

గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసిన తూప్రాన్ యువకులు

# యువకులంతా సైనికుడిలా పనిచేయాలి

**ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

గజ్వేల్, అక్టోబర్ 27: గజ్వేల్ నియోజకవర్గంలోని యువకులంతా సైనికుడిలా పని చేయాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ మండలానికి చెందిన పలువురు యువకులు గజ్వేల్‌లో శుక్రవారం ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌కు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. గతంలో కంటే ఈసారి భారీ మెజార్టీ వచ్చేలా గ్రామాల్లో ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేసి అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చేశారన్నారు. తూప్రాన్ మండలం నుంచి కేసీఆర్‌కు అత్యధికంగా ఓట్లు పడేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కోట్లాది రూపాయల నిధులతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ మండల యువకులు పాల్గొన్నారు.



దుబ్బాకలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

# దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరాలి


## అభివృద్ధికి ఓటు వేద్దాం.. ప్రభాకర్‌రెడ్డిని గెలుపించుకుందాం

- **దుబ్బాకలో బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 27: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని, రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలను నమ్మవద్దని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలో పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి గడపను తట్టి ఓటర్లను పలకరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలని అభ్యర్థించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, సీనియర్ నాయకులు పల్లె రామస్వామిగౌడ్, వడ్లకొండ శ్రీధర్, భూంరెడ్డి, సంజీవరెడ్డి, బట్టు ఎల్లం, శ్రీరాం రవీందర్, రాజు, చాడ భాను, బండిరాజు, కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఆస స్వామి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పకుండా అమలు చేసి తీరుతారని స్పష్టం చేశారు. ప్రతి పక్షనాయకులు మోసపూరిత హామీలతో వస్తున్నారని వారిని నమ్మి ఓటు వేయవద్దని కోరారు. గతంలో ఇవ్వని హామీలను సైతం సీఎం కేసీఆర్ పక్కాగా అమలు చేస్తున్నారని తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనబడుతుందన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే దుబ్బాక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఓటర్లకు వివరించారు. గడిచిన మూడేండ్లలో దుబ్బాక అభివృద్ధిలో ఎంతో వెనుకబడ్డామని నేడు ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకొని రెట్టింపు అభివృద్ధిని చేసుకుందామని తెలిపారు. ఉద్యమ గడ్డ అయిన దుబ్బాకలో గులాబీ జెండా ఎగరాలని అందుకు ఓటర్లంతా కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ, నాయకులు ఆకుల దేవేందర్, తునికి సురేశ్, ఖలీల్, పర్సకృష్ణ, పడాల నరేశ్, మల్లేశంగౌడ్, పులిగారి ఎల్లం, కొట్టె రాజు, ఎంగారి రాజిరెడ్డి, భూపాల్, రాజశేఖర్, చంద్రమౌళి, దేవుని చంద్రయ్య, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



దుబ్బాకలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ప్రచారంలో కౌన్సిలర్లు యాదగిరి, స్వామి, పట్టణ శాఖ అధ్యక్షుడు వంశీ



సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం పోతులబొగుడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సభా వేదికపై అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు

# కేసీఆర్ అంటేనే నమ్మకం

## విశ్వసనీయతకు మారుపేరు


### కాంగ్రెస్ అంటేనే నాటకం.. నయవంచనకు కేరాఫ్ అడ్రస్

- **కాంగ్రెసోళ్ల మాటలింటే మోసపోతం..గోస పడ్తం..**
- **చెవులతో విన్నది నమ్మకండి.. కండ్లతో చూసి ఓటేయండి**
- **కాంగ్రెస్‌వి ఝూఠా మాటలంటూ మంత్రి హరీశ్‌రావు ఫైర్**
- **అందోల్ పోతులబొగుడలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్**
- **గులాబీమయమైన అల్లాదుర్గం, వట్‌పల్లి రోడ్డు**
- **కాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు**
- **కడుపుబ్బా నవ్వించిన జబర్దస్త్ ఫేమ్ నటులు**

అందోల్, అక్టోబర్ 27: కాంగ్రెస్ అంటేనే నాటకం, నయవంచనకు కేరాఫ్ అడ్రస్ అని.. కేసీఆర్, బీఆర్‌ఎస్ అంటే విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే ఝూఠా మాటలింటే మోసపోతం, గోసపడ్తమని.. చెవులతో విన్నది నమ్మకుండా.. కండ్లతో చూసి ఓటేయాలని మంత్రి హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పోతులబోగుడ చౌరస్తాలోని పత్తి మిల్లు ప్రాంగణంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలయ్‌బలయ్ లాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలందిరినీ ఒకచోటకు చేర్చడంతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అందరకీ పాతరోజులను గుర్తు చేశారన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నియోజక వర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.. ఇంటి బిడ్డాలా ఉంటాడని ఆ మంచి తనమే నేటి ఈ అశేష జనవాహినికి నిదర్శనమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందోల్ నియోజకవర్గ అభివృద్ధికి క్రాంతికిరణ్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. పాలపిట్టలాంటి మంచి మనసున్న సీఎం కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషి చేస్తున్నారని... ఇప్పుడూ దేశ రాజకీయాల్లో సైతం క్రీయాశీలకం కానున్నారన్నారు. బీఆర్‌ఎస్ దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తుందని బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదన్నారు. ఆనాడు తెలంగాణ కోసం 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి కేసీఆర్ ఢిల్లీ మెడలు వంచి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పెత్తనం కోసం పాకులడుతుందని.. అలాంటి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేసి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

### కాంగ్రెస్ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం కర్ణాటక పరిస్థితులే...

కాంగ్రెస్ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితులే నిదర్శనమని మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల కష్టాలు 60 ఏండ్ల పాలనలో ఏనాడూ గుర్తుకు రాలేదు.. ఎన్నికలు రాగానే అబద్ధపు వాగ్దానాలతో రైతులను మోసగించాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే సీఎం కేసీఆర్‌కు రైతుల అండా ఎల్లప్పుడు ఉంటుందని, ప్రతిపక్షాలు బుటకపు మ్యానిఫెస్టోలతో రైతులను బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. గతంలో సింగూర్ అంటే జంటనగరాలకు పరిమితం చేశారని.. కానీ సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాకే పరిమితం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరందించి అండగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తపన పడే వ్యక్తి అని, ఈ ఐదేండ్లలో గ్రామాలను చాలా అభివృద్ధి చేశాడని, మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మారుతి, ఎన్నికల నియోజక ఇన్‌చార్జి ఫరూఖ్ హుస్సేన్, రాష్ట్ర నాయకుడు రాహుల్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, సర్పంచ్ సురేఖాబుద్ధిరెడ్డి, ఎంపీటీసీ ఇందిరా, ఏఎంసీ చైర్మన్ రజినీ కాంత్, ఎంపీపీలు కృష్ణవేణి, బాలయ్య, శైలజ, జడ్పీటీసీలు అపర్ణ, మీనాక్షి, మల్లికార్జున్, వరం చైర్మన్ వీరా రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు అశోక్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.





### 60 ఏండ్లలో కానీవి పదేండ్లలో చేసి చూపారు


సీఎం కేసీఆర్ ఎంతో మంచి మనస్సున్న వ్యక్తని ముందు చూపుతో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎండిపోయిన చెరువులు, పొట్ట చేతబట్టుకుని వలస వెళ్లే కూలీలే దర్శనమిచ్చేవారన్నారు. కానీ స్వరాష్ట్రంలో అలుగులు పారుతున్న చెరువులు పచ్చని పంటలతో పొలాలు దర్శనమిస్తూ చేతినిండా పని దొరుకుతూ.. సంతోషంగా ఉన్నారన్నారు. ఇతర రాష్ట్రాలకు కూలీకి వెళ్లే తెలంగాణ బిడ్డలు సొంత రాష్ట్రంలో దర్జాగా బతుకుతూ పొరుగు రాష్ట్రాల వారికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఇదే కదా ప్రజలు కోరుకున్న బంగారు తెలంగాణ అని ఆట, పాటల రూపంలో ప్రజలకు వివరించారు. **– గోరటి వెంకన్న, ఎమ్మెల్సీ**



మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ మఠం భిక్షపతి



కార్యక్రమానికి హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజలు



సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు

# గులాబీవనమైన వట్‌పల్లి-అల్లాదుర్గం రోడ్డు

- **ఆకట్టుకున్న అలయ్ బలయ్**
- **దుమ్ములేపిన గాయకులు, నవ్వించిన జబర్దస్త్ ఆర్టిస్టులు**

వట్‌పల్లి, అక్టోబర్ 27: వట్‌పల్లి, అల్లాదుర్గం రోడ్డు గులాబీమయమైంది. శుక్రవారం పోతులబొగుడ చౌరస్తాలో అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ నిర్వహించగా కార్యక్రమానికి ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరను హరీశ్‌రావు, ఎమ్మెల్సీ గొరెటి వెంకన్న, ఎంపీ బీబీపాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి తదితరులు హాజరయ్యారు. అందోల్, జోగిపేట మున్సిపాలిటీతో పాటు అందోల్, వట్‌పల్లి, అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్, పుల్కల్, చౌటకూర్, రాయికోడ్, మునిపల్లి మండలాల నుంచి పెద్దఎత్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, పారీ శ్రేణులు హాజరయ్యారు. దీంతో వట్‌పల్లి-అల్లాదుర్గం ప్రధాన రహదారి మొత్తం గులాబీ వనమైంది. అలయ్‌బలయ్ సందర్భంగా రచయిత యశ్‌పాల్, గాయనీ రేలారే గంగా ఆటపాటలతో దుమ్ములేపారు. జబర్దస్ట్ ఆర్టిస్టులు జీవన్, రాము తదితరులు కమేడితో నవ్వించారు. ఆటపాటలతో ప్రాంగణం మార్మోగగా..ప్రభుత్వ పథకాలను పాటల రూపం లో వివరించడంతో పార్టీశ్రేణులు ఉత్సాహంగా డ్యాన్సులు చేశారు.



మంత్రి హరీశ్‌రావుతో స్టేట్ ట్రెడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

### నన్ను ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

అందరి సహకారంతో రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలయ్‌బలయ్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే మీ ఆదరాభిమానం నాపై ఇలాగే ఉండాలని, మీ అందరి ఆశీర్వాదం, కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆశీస్సులతో గ్రామాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామంలో సైతం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. **– క్రాంతి కిరణ్, ఎమ్మెల్యే**



అందోల్ : నృత్యం చేస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు, కళాకారులు